





# తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 318 బుధవారం 13-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

**యువత ఈ సవాల్ ను స్వీకరించాలి**

**కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు**



**హైదరాబాద్,నవంబర్12:** పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ఠ్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్య్రం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

**దాడిలో బిఆర్ఎస్ నేత**

**పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు**

**దాడికి పాల్పడేలా సురేశ్‌ను**

**ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి**

**కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి**

**దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు**

**పరారీలో పట్నం అనుచరుడు సురేశ్**

**రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు**



**హైదరాబాద్,నవంబర్12:** ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం.

## బిఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

- కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం
- మీడియా సమావేశంలో

**మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక**

**హైదరాబాద్,నవంబర్12:** లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని



తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు.

# నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై నజర్

**- కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ**

**-అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి -అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర**



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**
నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐ డీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ పక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడ దన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు.2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయన్నారు.

## రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

**గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్**



**హైదరాబాద్, నవంబర్ 12:** భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

**అధ్వాన స్థితికి చేరుకున్న గాలిలో నాణ్యత**

**న్యూఢిల్లీ, నవంబర్ 12:**
దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్ వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి.

## గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని



నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు. ప్రజల సమస్యలు పక్కకు పెట్టి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చెక్కర్లు కొట్టడమే సరిపోతుందని విమర్శించారు. ఇప్పటికైనా లగచర్లలోని గిరిజన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# మంత్రి కొండా సురేఖమ్మను కలిసిన ఆకుతోట కుమారస్వామి



**తొలి సమయం జయశంకర్ భూపాల్ పెల్లి నవంబర్ 12 :** అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖమ్మను మంగళవారం వరంగల్ లోని 'ఓ' సిటీ క్యాంప్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ నేతృత్వంలో..కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆకుతోట కుమారస్వామి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించేందుకు సమగ్ర బీసీ కుల గణన చేపట్టడంలో ముఖ్య భూమిక పోషించిన కొండా సురేఖమ్మను బీసీ కులస్తులందరూ జీవితంలో మర్చిపోలేరన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణముల నిరంతరం బహుజనుల కోసమే పరితపించే మంత్రి కొండా సురేఖమ్మ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయన ఆకాంక్షించారు.

## మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో

# మహిళల సమస్యల పరిష్కారం

**- నేదునూరి జ్యోతి భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట ప్రధాన కార్యదర్శి - ఏకురి లతా దేవి రాష్ట్ర సహాయ కార్యదర్శి**



**తొలి సమయం వరంగల్ నవంబర్ 12:** ప్రకృతిలో మానవ సమాజంలో స్త్రీ సగభాగం కనుక ఆమెకు ప్రకృతిలో సమాజంలో సగభాగం హక్కులు బాధ్యతలు పురుషునితో సమానంగా ఉండాలని వారు అన్నారు మానవజాతి సంచార జీవితము నుండి స్థిరనివాసం ఏర్పరచుకునే క్రమంలో స్త్రీ పురుష సంబంధాలలో వచ్చిన మార్పు స్త్రీని రెండవ స్థానంలోకి నెట్టారు అన్నారు పురుషుడు స్త్రీని సొంత వస్తువుగా చూస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ పురాణాలు ఇతిహాసాలు కథలు సాంప్రదాయాలు మహిళను ఒక బానిస మనస్తత్వానికి అలవాటు చేయడం జరిగిందని నేదునూరి జ్యోతి తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు మహిళలు సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సమయమిది సామ్రాజ్యవాద దోపిడి వికృత రూపాన్ని ప్రదర్శిస్తూ స్త్రీ పురుష భేదాలు లేకుండా కబళించాలని చూస్తున్న సందర్భం అన్నారు అందుకే స్త్రీ సమస్యలతో పాటు పీడిత ప్రజల విముక్తి జరగాలంటే జాతీయ ప్రజాతంత్ర విప్లవమే పరిష్కారమన్నారు మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం కొరివి పార్టీ కార్యాలయంలో పద్మ అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరై నేదునూరి జ్యోతి లతదేవి మాట్లాడుతూ మాతృస్వామ్య వ్యవస్థ కొరకు నిర్మాణం కొరకు స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంతం కావాలని అందుకు మహిళ క్రియాశీల పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ఆచారాలు సాంప్రదాయాలు కట్టుబాట్లు స్త్రీలకు మాత్రమే విధించబడడం విచారకరమన్నారు. స్త్రీలను లక్షాధికారి చేస్తానని చెప్తున్న పాలకులు ముందుగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తూ మహిళా సాధికారిక త వైపు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేధించి అశ్లీల సాహిత్యాన్ని సమాచార వ్యవస్థను అరికట్టి స్త్రీకి రక్షణ కల్పించాలన్నారు. చట్టాలను కఠినతరం చేయాలని. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా. కేసులను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహిళలకు అవసరమైన సంక్షేమ పతకాలు. ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 మరియు 24 తేదీలలో హైదరాబాదులో భారత జాతీయ మహిళా సమఖ్య నిర్మాణ కౌన్సిల్ జరుగుతుందని మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అనేక సమస్యలు. ఎదుర్కొంటున్నారని మహిళలకోసం ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదని వాటి అమలుకు మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు మహిళా సమాఖ్య నిర్మాణానికి బలోపేతానికి పార్టీ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబ లక్ష్మి కొరివి మండల కార్యదర్శి కరణం రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఫాతిమా యకమ్మ, పద్మ లక్ష్మి రాణి, మాలి, హలిమ మాధవి, భాగ్యమ్మ,రాజన్న, ఉపేంద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సవాళ్లను ఎదుర్కునేలా ప్రత్యేక బృందం

**శిక్షణ తీసుకున్న 30మంది పోలీసులతో స్వాట్ టీమ్**

**విశాఖపట్టణం,నవంబర్12:ం** అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో వరుస ప్రమాదాలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆయా పారిశ్రామిక ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న 30 మంది పోలీసు సిబ్బందితో 'స్వాట్ టీమ్' ను పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆందోళనకారులు, నిరసనకారులను అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ఈ స్వాట్ టీం ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. విశాఖ కైలాసగిరిలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న స్వాట్ టీంతో జిల్లా ఎస్పీ మాట్లాడారు.

### బలపాల స్కూల్ కు పూర్వ విద్యార్థి

## ఎల్ఈడి టీవీ వితరణ




**తొలి సమయం, కురవి నవంబర్ 12 :** బలపాల జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థి, హార్డ్వేర్ ఇంజనీర్ కొప్పుల రవికుమార్ ,తన తండ్రి కొప్పుల వెంకన్న జ్ఞాపకార్థం, ప్రముఖ డాక్టర్ దేవులపల్లి కేశవరావు సైకియాట్రిస్ట్ ప్రోద్బలంతో ఎల్ఈడి టీవీని వితరణ చేసి దాతృత్వ గుణాన్ని తెలియజేశారు, వారు సహాయం చేయడానికి బలుపాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలుకుంట్ల సునీత అభ్యర్థనే ప్రేరణగా నిలిచింది.. జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు కే నరసింహారెడ్డి గుండ్రాతిమడుగు కాంప్లెక్స్ సి ఆర్ పి సమక్షంలో టీవీని అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు దాతను అభినందించారు.

### పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో

## ముగిసిన వాదనలు

**తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు**

**తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ**

**హైదరాబాద్,నవంబర్12:** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే భేటీ

**అమరావతి,నవంబర్12:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం కొనసాగింది. తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి హాజరయ్యారు. శాసనసభ, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఉభయ సభల్లో చీఫ్ విప్, విప్‌ల నియామకంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# స్థానిక పత్రికలపై సొంత రాష్ట్రంలో వివక్ష

## - అన్యాయం జరిగితే పోరాటాలకు సిద్ధం - హైదరాబాద్‌లో డబ్ల్యూజేఐ రాష్ట్ర సదస్సు





**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్ 12**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్థానిక పత్రికల యాజమాన్యాలు రాష్ట్రంలో అంతులేని వివక్షకు గురవుతున్నాయని డబ్ల్యూజేఐ రాష్ట్ర సదస్సు అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి స్థానిక పత్రికల పట్ల సానుభూతి ఉన్నప్పటికీ, వాటి సమస్యలపై సరైన ప్రతినిధ్యం వహించే విషయంలో రాష్ట్ర జర్నలిస్టులకు సుదీర్ఘకాలం ప్రాతినిధ్య వహిస్తున్నామని చెప్పుకొంటున్న సంఘం వైఫల్యం చెందిందని ఆరోపించింది. తెలంగాణ స్థానిక పత్రికలు- యాజమాన్యాలు- అక్రిడిటేషన్లు - రేట్ కార్డులో వివక్ష... డిమాండ్ల సాధన అంశాలపై బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మంగళవారం హైదరాబాద్ నాగోల్‌లో మంగళవారం రాష్ట్ర సదస్సు విజయవంతంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి స్థానిక పత్రికల యజమానులు, ఎడిటర్లు, పాత్రికేయులు దీనికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. డబ్ల్యూజేఐ గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు సామాజికవేత్త, రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీమనోహర్, వీ 3 న్యూస్, విశ్వంభర పత్రికల అధినేత, పలుస్వచ్ఛంద సంస్థల నిర్వాహకుడు డాక్టర్ కాచం సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. డబ్ల్యూజేఐ అధ్యక్షుడు రాణాప్రతాప్, ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శులు శివనాద్రి ప్రమోద్‌కుమార్, క్రాంతి, సహ కార్య నిర్వాహక కార్యదర్శి బెజ్జంకి నరేశ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

**జాతిప్రయోజనాలే లక్ష్యం కావాలి**

జాతి ప్రయోజనాలే లక్ష్యంగా జర్నలిస్టులు పనిచేయాలని మురళీమనోహర్ సూచించారు. పాత్రికేయులు తమ రాతలతో దేశ ఔన్నత్యాన్ని చాటాలన్నారు. కించపరిచేలా, గొప్పదనాన్ని తగ్గించేలా కథనాలు రాయవద్దన్నారు. సమాజంలో వెలుగులు నింపే వృత్తిని స్వచ్ఛందంగా స్వీకరించిన పాత్రికేయుల జీవితాలు చీకట్లో ఉండటం బాధాకరమన్నారు. వారి సమస్యలపై పోరాడేందుకు డబ్ల్యూజేఐ ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ సంస్థకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

**సంఘాలు ప్రభుత్వాలకు వత్తాసు పలకొద్దు: కాచం**

డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ పాత్రికేయ సంఘాలు ప్రభుత్వాలకు వత్తాసు పలకకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసమే పాటుపడాల్నారు. అప్పుడే ఆ సంఘాలకు , నాయకులకు విలువ, గౌరవం లభిస్తాయన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే వారిలో అత్యంత ముఖ్యులు పాత్రికేయులని, వారు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వారి సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ చేసే పోరాటాలకు అండగా ఉంటానని అన్నారు. చిన్నా, పెద్ద అని కాకుండా అన్ని పత్రికలను సమంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సంఘాలతో నిమిత్తం లేకుండా అందరు పాత్రికేయుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ పాటు పడుతుందని నందనం కృపాకర్ అన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు చేపట్టడమే కాకుండా జిల్లా, మండల స్థాయిలో విస్తరించిన యూనియన్ డబ్ల్యూజేఐ మాత్రమేనని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు.

**ఆ వ్యాఖ్యలు దురదృష్టకరం**

మీడియా అకాడమీ అధ్యక్షుడిగా, జర్నలిస్టుల అక్రిడిటేషన్ల మార్గదర్శకాల రూపకల్పన కమిటీ ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తి, సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో, అక్రిడిటేషన్లు అమ్మకుంటున్నారని, అవి అంగట్లో సరుకులా మారాయని వ్యాఖ్యానించడం దురదృష్టకరమని, అలాంటి వ్యక్తికి ఆ పదవుల్లో ఉండే నైతిక అర్హత లేదని రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. జర్నలిస్టు సమాజంలో అనైతిక విధానాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంతకాలం జర్నలిస్టులను నిర్దేశిస్తూ వచ్చిన సంఘమే కారణమన్నది జగమెరిగిన సత్యమన్నారు.స్థానిక పత్రికల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వంతో ప్రాతినిధ్యం వహించేందుకు తమ సంఘం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం ఈ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుంటుందనేనమ్మకం తమకుందన్నారు.స్థానిక పత్రికలకు ఎలాంటి అన్యాయం జరిగినా, వారితో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ప్రకటించారు.

**తీర్మానాలు...**

తెలంగాణ స్థానిక పత్రికల అక్రిడిటేషన్ల జారీ కోసం ఇంతకాలం అనుసరించిన కేటగిరిల విధానాన్ని తొలగించిపత్రికలన్నిటిని సమదృష్టితో చూడాలని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు లోబడి, ఆయా పత్రికలు ప్రచురించే పేజీల ఆధారంగా అక్రిడిటేషన్లు కేటాయించేందుకు అనువుగా మార్గదర్శకాలు రూపొందించాలని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 12 పేజీలతో వెలువడే పత్రికలకుసమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో కనీసం 8 అక్రిడిటేషన్లు, ప్రచురణ కేంద్రంలో రెండు అక్రిడిటేషన్లు, ప్రతి మండల కేంద్రంలో ఒకఅక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే 8 పేజీలతో వెలువడే పత్రికలకు ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ఆరు అక్రిడిటేషన్లతో పాటు ప్రతి మండల కేంద్రంలో పనిచేసే జర్నలిస్టుకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించాలని కోరింది. సీనియారిటీ, పేజీలు, సర్క్యులేషన్ ఆధారంగా స్థానిక పత్రికలకు కల్పించాల్సిన అప్‌గ్రేడేషన్ విషయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న జాప్యం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. గత ఏడేళ్లుగా కొనసాగుతున్న ఈ జాప్యానికి స్వస్తి పలికి, అప్ గ్రేడేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసింది. స్థానిక పత్రికల రేటు కార్డు పెంపుదలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి పురోగతి లేదని, సమైక్య రాష్ట్రంతో పోలిస్తే రేటు కార్డు ధరలు మరింత తగ్గిపోయాయని ఈ అన్యాయాన్ని సవరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డబ్ల్యూ జే ఐ అభిప్రాయపడింది. న్యూస్ ప్రింట్, ప్రింటింగ్ మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ పరిస్థితుల్లో స్థానిక పత్రికల యాజమాన్యాలు పత్రికలు ముద్రించడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని సమావేశం అభిప్రాయపడింది. గత పదేళ్లలో పెద్ద పత్రికల టారిఫ్ ధరలు పెంచిన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి ఊతం ఇచ్చిన చిన్న పత్రికల విషయంలో చూపడం తగదని పేర్కొంది. ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక పత్రికలకు వర్గీకృత ప్రకటనలు, భూసేకరణ ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తిగా నిలిపివేయడం బాధాకరమని పేర్కొంది. స్థానిక పత్రికలు క్లాసిఫైడ్, భూ సేకరణ ప్రకటనలు కేటాయిస్తేబడ్జెట్ తగ్గడంతో పాటు, ఆమేరకు ఖజానాకు సహాయపడుతుందని తెలిపింది. స్థానిక పత్రికల ఎంప్యానల్మెంట్ విషయంలో ఏళ్ల తరబడి జాప్యం కొనసాగించడం తగదని, డిపిఆర్ఓ కార్యాలయాలు, సమాచార శాఖ కార్యాలయంలో పత్రికల హాజరు శాతాన్ని బట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారిఎంప్యానల్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేసింది. ఇప్పటివరకు ఎంప్యానల్మెంట్ కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు అన్నింటిని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసింది. రోజురోజుకు పెరిగిపోతున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా స్థానిక పత్రికలకు కేటాయించేప్రకటన రేట్లు సవరించాలని కోరింది. ప్రస్తుతం పది రూపాయల నుండి ఉన్న రేట్లలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది. నివేశన స్థలాల కేటాయింపు, బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకాల్లో పెద్ద పత్రికల జర్నలిస్టులతో సమానంగా, స్థానిక పత్రికల జర్నలిస్టులకు వాటా ఇవ్వాలని కోరింది. నివేశన స్థలాల కేటాయింపు సంబంధించి జరిపే సంప్రదింపుల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేసింది. జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలను పెంపొందించడం కోసం రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా, డెస్కు, వీడియో జర్నలిస్టులకు కార్యశాలలు నిర్వహించి,, వారికి ఉపయుక్తమైన సాహిత్యాన్ని ముద్రించాల్సిన బాధ్యతల నుంచి పూర్తిగా వైదొలగిన మీడియా అకాడమీ అధ్యక్షుడు ఇతర వ్యాపకాల్లో మునిగితేలడాన్ని డబ్ల్యూజేఐ ఆక్షేపించింది.

# రేఖపల్లి ఎన్కౌంటర్ పై మావోయిస్టుల లేఖ విడుదల



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण बस्तर डिविजनल कमेटी
प्रेस वक्तव्य
दिनांक–12 नवंबर, 2024

8 नवबंर में बिजापूर जिला, ऊसूर ब्लॉक, छुटबाय-गुंडम, नंभीधारा, गलगाम, और बिजापूर थाना व कैम्पों से डीआरजी, सीआरपीएफ, कोब्रा, एसटीएफ व बस्तर फायटर बलों द्वारा रेखापल्ली, तूमीरगूड़ा, गुंड्रिगूड़ा, सिंगनपारा गांवों पर संयुक्त रूप से हमला कर एक पीएलजीए कॉमरेड के सहित 2 जन आम ग्रामीणों को निर्मम तरिका से हत्या का कड़ी से कड़ी शब्दों में निंदा करें!

बीजापुर जिला, पामेड़, तर्रेम थाना क्षेत्र के मारोडबाका, कमलापूरम, रेखापल्ली, तूमीरगूड़ा, गुंड्रिगूड़ा, सिंगनपारा गांवों पर नवबंर 8 तारीख को डीआरजी, सीआरपीएफ, कोब्रा, एसटीएफ व बस्तर फायटर बलों द्वारा संयुक्त रूप से आपरेशन चलाकर सुबह 6 बजे से लेकर करीबन 3 बजे तक हमला कर अपनी खेत में धान काट रहे आम ग्रामीणों के ऊपर अंधाधुंध फायरिंग किये. इन फायरिंग में तूमीरगूड़ा के निवासी पोड़ियम हिड़मा, रेखापल्ली के निवासी कुंजाम जोगा निहत्थे ग्रामीण को निर्मम तरिका से हत्या की है. ये दोनों ग्रामीण शादी–शुदा, बाल बच्चे भी हैं. और कुछ ग्रामीण घायल भी हुई. पकड़े गए दसियों महिलाओं–पुरूषों को भी बूरी तरह मार–पीट कर बिजापूर जिले में ले गये. और इनका अब तब कोई पत्ता नही हैं.

इसी हमलों को मुहतोड़ जबाव देने के लिए हमारी पीएलजीए बलों ने उन पर फायरिंग की. इस हमलें में हमारे पीएलजीए के साहसिक योद्धा व 10वॉं प्लाटून के कमांडर कॉमरेड माड़वी जोगा शहीद हुआ. वे सुकमा जिला, कोंटा ताहसिल, ग्राम कोलाईगूड़ा कोसानपारा का निवासी है, वैसे एक गुरिल्ला के जांबाज योद्धा को हमने खो दिया. इस हमलें में पुलिस को भी नुक्सान पंहुचाया गया, लेकिन उनके नुक्सान को चुपाकर रखा.

इस फायरिंग में शहीद हुई कॉमरेडों को हमारी पार्टी भारत की कम्युनिस्ट पार्टी (माओवादी) की दक्षिण बस्तर डिविजनल कमेटी सिर झुकाकर विनम्रता से क्रांतिकारी श्रद्धासुमन अर्पित करती है. और उनके परिवार सदस्यों, बंधु–मित्रों, के दुख में शामिल होती है. इन कामरेडों ने साम्यवादी समाज के सपनों को पूरा करने के लिए अंतिम सांस तक लड़ने की कसम खाती है. उसके लिए भारत की नवजनवादी क्रांति में शामिल होने भारत की तमाम उत्पीड़ित जनता को हमारी दक्षिण बस्तर डिविजनल कमेटी आह्वान करती है.

इस प्रतिक्रांतिकारी रणनीतिक सूरजकुंड के अंतर्गत "आपरेशन कगार" हमलों के तहत इन गांवों पर डीआरजी, सीआरपीएफ, कोब्रा, एसटीएफ व बस्तर फायटर बलों द्वारा गांवों पर हमला कर आम ग्रामीणों को मार–पीट करना, हत्या करना, फर्जी मुठभेड़ करना, महिलाओं पर हत्या–अत्याचार करना व घरों से सोना चांदी, पैसा लूट–पाट कर ले जाना, और माओवादियों के नाम से आम ग्रामीणों को जेलों में ठूंसा जा रहे हैं. इसलिए इन इलाकों के लोगों को हड़पम मचा रहे हैं. और अपनी खेत–खलियानों में जाने से डर का माहौल बना हुआ है.

हमारे क्रांतिकारी आंदोलन को उन्मूलन करने के नाम से केंद्र–राज्य के फासीवादी सरकार यहां के जल–जंगल–जमीन को देश–विदेशी के साम्राज्यवाद, दलाल नौकर शाही पूंजीपतियों को सौंपने के लिए तेजी से कॉर्पेट सुरक्षा कैंपों, सड़कों, मोबाइल टॉवरों का विस्तार कर रही है. पुलिस दमन व नये कैंपों, सड़कों का शांतिपूर्ण तरीके से विरोध कर रहे लोगों पर लाठी–गोली–जेल जैसे क्रूर तरीका से दमन चला रहे हैं.

इस मुठभेड़ को हमारी पार्टी दक्षिण बस्तर डिविजनल कमेटी कड़ी शब्दों में खण्डन करते हैं. और मानवाधिकार, बुद्धीजीवि कार्यकर्ताओं, मीड़िया कर्मियों, महिला संगठनों, जनहितैषियों, आदिवासी प्रेमियों से अपील करते है कि इस मुठभेड़ में शहीद हुए 2 ग्रामीणों की सच्चाई को जानने उक्त घटना स्थल का दौरा कर पीड़ित परिवारों से मुलाकत करें. और पुलिस कैंपों, सड़क, पुल–पुलियों का निर्माण के खिलाफ, जल–जंगल–जमीन, संसाधानों को बचाने के लिए जारी जनांदोलनों का समर्थन करें. जनता पर चलाई जा रही भीषण दमन यानी हवाई बमबारी, झूठी मुठभेड़ों, अत्याचारों, अवैध गिरफ्तारियों के खिलाफ आवाज बुलंद करें. दोषी पुलिस–डीआरजी, सीआरपीएफ, कोब्रा, एसटीएफ व बस्तर फायटर गुंडों पर कड़ी कार्रवाई करने, पद से बर्खास्त करने की मांग को लेकर संघर्ष करें, इस तरह के मुठभेड़ एवं मार–पीट, हत्या–अत्याचार, जुलुम के खिलाफ में आगे आवें, जनसंघर्ष को तेज करें व विस्तार करें.

गंगा
सचिव
दक्षिण बस्तर डिविजनल कमेटी
भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

**తొలి సమయం, చర్ల,నవంబర్ 12**

నవంబర్ 8వ తేదీన బీజాపూర్ జిల్లా, ఉసూర్ బ్లాక్, చుత్బాయి-గుండం, నంబిధార, గల్గాం, బీజాపూర్ పోలీస్ స్టేషన్లు, శిబిరాల్లో డిఆర్జి, సిఆర్పిఎఫ్, కోబ్రా, ఎస్టిఎఫ్, బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా రేఖాపాలి, తూమిర్గూడ, గుండిర్గూడ, సింగన్పారా గ్రామాలపై దాడి చేసి పిఎల్జిఎ సహచరుడితో సహా ఇద్దరు పౌరులను నిర్దాక్షిణ్యంగా చంపడాన్ని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోవాది) దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ 12 నవంబర్ 2024 నాటి పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించింది. నవంబర్ 8న డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైర్ ఫోర్స్ సంయుక్తంగా బీజాపూర్ జిల్లాలోని మరోదబక, కమలాపురం, రేఖాపల్లి, తూమిర్గూడ, గుండిర్గూడ, సింగన్పారా గ్రామాలలో ఆపరేషన్ నిర్వహించాయి. ఈ కాల్పుల్లో తుమ్మిర్గూడ పోడియం హిడ్మ రేఖాపల్లికి చెందిన కుంజం జోగా అనే వ్యక్తి నిరాయుధ గ్రామస్తుడిని దారుణంగా హతమార్చాడు. ఇద్దరికీ వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతమంది గ్రామస్తులు కూడా గాయపడ్డారు. పట్టుబడిన పదుల సంఖ్యలో పురుషులు మరియు మహిళలను కూడా దారుణంగా కొట్టారు మరియు బీజాపూర్ జిల్లాకు తీసుకువెళ్లారు, ఇప్పుడు వారి జాడ లేదు. ఈ దాడులకు తగిన సమాధానం ఇవ్వడానికి, మన పిఎల్జిఏ దళాలు వారిపై కాల్పులు జరిపాయి. ఈ దాడిలో, మన పిఎల్జిఎ యొక్క ధైర్య యోధుడు మరియు 10వ ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ మడ్వి జోగా అమరవీరుడు అయ్యారు. ఆయన సుక్మా జిల్లాలోని కొంటా తాలూకాలోని కొలైగూడ కొసన్పారా గ్రామంలో నివసిస్తున్నారు. ఈ దాడిలో పోలీసులు కూడా గాయపడ్డారు. మా పార్టీకి చెందిన సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోవాది) ఈ కాల్పుల్లో అమరులైన సహచరులకు వినయంగా విప్లవాత్మక నివాళులు అర్పిస్తోంది. మరియు వారి కుటుంబాలు, స్నేహితులు మరియు పొరుగువారు. ఈ సహచరులు కమ్యూనిస్టు సమాజం కలలను నెరవేర్చడానికి తమ చివరి శ్వాస వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తారు. దాని కోసం, మన దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ భారతదేశంలోని అణచివేతకు గురైన ప్రజలందరూ భారతదేశంలోని నవ ఉదారవాద విప్లవంలో చేరాలని పిలుపునిచ్చింది. ప్రతి-విప్లవాత్మక వ్యూహాత్మక సూరజ్ కుండ్ కింద, డిఆర్జి, సిఆర్పిఎఫ్, కోబ్రా, ఎస్టిఎఫ్ మరియు బస్తర్ యుద్ధ దళాలు ఈ గ్రామాలపై దాడి చేస్తున్నాయి, సాధారణ గ్రామస్తులను కొట్టడం, చంపడం, నకిలీ ఎన్కౌంటర్లు, మహిళలను చంపడం మరియు హింసించడం, ఇళ్ల నుండి బంగారం, వెండి మరియు డబ్బును దోచుకోవడం, మరియు సామాన్య గ్రామస్తులను జైళ్లలో పెట్టడం మావోల పేరిట. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరియు వారి పొలాలకు వెళ్లడం గురించి భయపడే వాతావరణం ఉంది. మన విప్లవ ఉద్యమాన్ని నిర్మూలించడం పేరిట, కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న ఫాసిస్ట్ ప్రభుత్వం కార్పొరేట్ భద్రతా శిబిరాలు, రోడ్లు, మొబైల్ టవర్లను వేగంగా విస్తరిస్తోంది, ఇక్కడి నీటి-అటవీ-భూమిని దేశ, విదేశాల సామ్రాజ్యవాదానికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల మధ్యవర్తిత్వ సేవకులకు అప్పగిస్తోంది. కొత్త శిబిరాలు, రోడ్లపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలను పోలీసులు లాఠీలు, కాల్పులు, జైలు వంటి క్రూరమైన పద్ధతులతో అణచివేస్తున్నారు. మా పార్టీ దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ ఈ ఎన్కౌంటర్ను తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఎన్కౌంటర్లో అమరులైన ఇద్దరు గ్రామస్తుల గురించి నిజం తెలుసుకోవడానికి మరియు బాధిత కుటుంబాలను కలవడానికి మానవ హక్కులు, మేధో కార్యకర్తలు, మీడియా సిబ్బంది, మహిళా సంస్థలు, ప్రజా ప్రయోజన సమూహాలు, గిరిజన ప్రేమికులు సంఘటన స్థలాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. నీరు, అటవీ భూమి, వనరులను కాపాడటానికి పోలీసు శిబిరాలు, రోడ్లు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న సామూహిక ఉద్యమాలకు మద్దతు ఇవ్వండి. ప్రజల క్రూరమైన అణచివేతకు వ్యతిరేకంగా మీ స్వరాన్ని పెంచండి . వైమానిక బాంబు దాడులు, తప్పుడు ఎన్కౌంటర్లు, దారుణాలు, అక్రమ అరెస్టులు నేరస్థులైన పోలీసు-డిఆర్జి, సిఆర్పిఎఫ్, కోబ్రా, ఎస్టిఎఫ్ మరియు బస్తర్ ఫైటర్ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోరాటం, పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేయడం, ఇటువంటి ఎన్కౌంటర్లు దెబ్బలు, హత్య-అత్యాచారాలు, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ముందుకు రావడం, జన్ సంఘర్ష్ను తీవ్రతరం చేయడం విస్తరించడం అని గంగా కార్యదర్శి దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోవాది) లేఖ విడుదల చేసారు.

# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కాంటా వేసి మిల్లులకు తరలించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**తొలి సమయం, హన్మకొండ, నవంబర్ 12**

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఏకేపి, పౌరసరఫరాలు, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 2024%-%-25 వానాకాలం ధాన్యం కొనుగోలు, చెల్లింపు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 ఐకేపి సెంటర్లు, 109 పిఏసిఎస్ మొత్తం 157 సెంటర్ల ద్వారా వానాకాలం సీజన్‌కు సధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. 31 రైస్ మిల్లులకు కొనుగోలు కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. జియోట్యాగింగ్ వల్ల రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం అండర్ టేకింగ్ ఇచ్చిన మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉత్వర్వులననుసరించి కొనుగోలు కొనుగోలు కేంద్రం నుండి రైతులప్రక్రియ గురించి సంబంధించిన 10 శాతం బ్యాంక్ గ్యారెంటీ అండర్ టేకింగ్ జరిగిందన్నారు. రైతుల వద్ద నుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే అన్‌లోడ్ చేసి రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో త్వరితగతిన అప్‌లోడ్ చేసి సంబంధిత ట్రగ్‌సీట్‌ను కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలన్నారు. ధాన్యం రవాణా లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. 2023%-%-24 సీజన్‌కు సంబంధించి పెండిరగ్ ఉన్న సి.ఎం.ఆర్ రైసును వారం రోజుల్లో క్లీయర్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ, డీసీఎస్వో దేవరాయి కొమరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌కు అతి ఉత్కృష్ట సేవా పతకం

**తొలి సమయం, వరంగల్ నవంబర్ 12**





పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే అతి ఉత్కృష్ట సేవా పతకానికి కేయుసి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న మల్లారెడ్డి తో పాటు హనుమకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే. మహేష్ లు ఎంపికైనారు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి దామెర మండలం కొగిలివాయి గ్రామానికి చెందిన కాగా, 1990 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖ లో చేరి గూడూరు, కొత్తగూడ, సంగెం,సుబేదారి పోలీస్ స్టేషన్ లో పనిచేయడం పోలీస్, జిల్లా అధికారుల నుండి పలు రివార్డులు, ప్రశంస పత్రాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవ, ఉత్తమ సేవా పతకాలను మల్లారెడ్డి అందుకున్నాడు. అలాగే హనుమకొండ జిల్లా, ఉప్పల్ కమలాపూర్ ప్రాంతానికి చెందిన మహేష్ 1996 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి సిసిఎస్, మీల్స్ కాలనీ, జనగామ పోలీస్ స్టేషన్ లో సమర్థవంతంగా నిర్వహిం చి పోలీస్ అధికారుల నుండి రివార్డులతో పాటు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంస పత్రాలను అందుకున్నాడు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి, మహేష్ లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### బరిగేలపల్లేలో వికలాంగుడి పంట ధ్వంసం

### అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆవేదన

**తొలి సమయం, చిగురుమామిడి నవంబర్ 12**



వికలాంగుడు వేసుకున్న మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లే గ్రామ పరిధిలోని బరిగెలపల్లేలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు రైతు,వికలాంగుడు బరిగెల సంపత్,వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇందుర్తి రెవెన్యూ పరిధిలో గల 184/డి లో ఉన్న దాదాపు ఎకరం భూమిలో ఉన్న మొక్కజొన్న పంటను రాజిరెడ్డితో పాటు మరికొంతమంది ట్రాక్టర్ తో వచ్చి అర్ధరాత్రి తన పంటను రోటివేటర్ వేసి ధ్వంసం చేశారని సంపత్ కంటతడి పెట్టారు. తాను వికలాంగుడిని అయినందునే తన భూమిలోకి వచ్చి తనను తన కుటుంబ సభ్యులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిపై తనకు అన్ని ఆధారాలు ఉన్నాయని,రాజిరెడ్డి అనే రైతు కొనుగోలు చేసిన భూమిలోకి వెళ్లకుండా తన భూమిలోకి వచ్చి తన నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంపత్ వివరించారు. అప్పులు చేసి మొక్కజొన్న పంట వేశానని చేతికొచ్చిన తన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి,వడ్లను సైతం ఎత్తుకెళ్లారని దింతో తనకు తీరని నష్టం చేశారని సంపత్ కుటుంబం గొల్లుమన్నారు. తన పంటను ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని సంపత్ కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను,జిల్లా కలెక్టర్ ను,పోలీసులను కోరుతున్నారు.

## బిజెపి దళిత మోర్చ మండల అధ్యక్షునిగా అయిలపాక సాగర్ నియామకం

**తొలి సమయం, చిగురుమామిడి,నవంబర్ 12**



బిజెపి పార్టీ దళిత మోర్చ మండల అధ్యక్షునిగా నవాబుపేట గ్రామనికి చెందిన అయిలపాక సాగర్ ను నియమించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. అనంతరం అయిలపాక సాగర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్థానని,మండలంలోని దళిత మోర్చ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాం గోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య

**తొలి సమయం, హన్మకొండ, నవంబర్ 12**



హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి రాజకీయ,కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మంగళవారం పరిశీలిం చారు. గ్రామంలో జరుగు తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ సర్వేలో భాగంగా కుటుంబ వివరాలను అడిగి నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వేకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్ కుటుంబ వివరాలు నమోదు చేస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి పరిశీలించారు. సర్వే లో అన్ని వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్ కు కలెక్టర్ సూచించారు. సర్వే సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు, సర్వే సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో గ్రామస్తుని హత్య

**తొలి సమయం, చర్ల,నవంబర్ 12**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో ప్రజాకోర్టును నిర్వహించి నక్సలైట్లు గ్రామస్థుడిని హత్య చేశారు. అతడిని పోలీస్ ఇన్‌ఫార్మర్ అని ఆరోపించి వందలాది మంది గ్రామస్తుల సమక్షంలో పదునైన ఆయుధంతో పొడిచి చంపినట్లు చెబుతున్నారు. విషయం జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోనిది. మత్వారా గ్రామానికి చెందిన మద్వి దూలారును నక్సలైట్లు కిడ్నాప్ చేసినట్లు సమాచారం. అనంతరం ఒకరోజు ముందు పోతేనార్ గ్రామంలో ప్రజా దర్బారు నిర్వహించారు. ఆయనను ప్రజాకోర్టు రేవులో నిలబెట్టారు. అతను పోలీసు ఇన్‌ఫార్మర్ అని ఆరోపించారు. పోలీసులతో కలిసి మా సమాచారం ఇస్తున్నారని నక్సలైట్లు గ్రామస్తుల ముందు చెప్పారు. అందుకే అతనికి మరణశిక్ష విధిస్తున్నారు అన్నారు. అనంతరం పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేశాడు. కాగా, ఈ విషయంపై మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి సైనికులను పంపినట్లు ఏఎస్పీ చంద్రకాంత్ గవర్ణ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 12వ వార్డులో దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ

**విజృంభిస్తున్న దోమలతో వార్డు ప్రజల సతమతం**

**అధికారుల నిర్లక్ష్యంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజల ఆవేదన**






**తొలి సమయం చిగురుమామిడి, నవంబర్ 12**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని 12వ వార్డులో పారిశుధ్యంపై అధికారులు ఆలసత్యాన్ని ప్రదర్శిస్తున్నారని, ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న పాపన పోలేదని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

12వ వార్డులోని బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో డ్రైనేజీ స్తంభించిపోయి మురుగునీరు దుర్వాసన వెదజలుతుందని దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విజృంభిస్తూ విష జ్వరాల బారిన పడుతున్నామని పెనుకుల సాయికిరణ్,మల్లం సదానందం,దాసరి రాజు,గుగ్గిళ్ల సత్తయ్య, పెనుకుల అనూష, మల్లం కళ్యాణి,పెనుకుల శ్రీనివాసులు మండిపడ్డారు.

గ్రామపంచా యతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న పాపను పోవడం లేదని,ఇండ్లలో చిన్న పిల్లలు జ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. దోమల నిర్మూలనకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీంతో దోమలు ఇండ్లలోకి చేరి రాత్రి పగలు తేడా లేకుండా వాటి ప్రతాపం చూపిస్తున్నాయని మల్లం సదానందం,సాయికిరణ్ పేర్కొన్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించి పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వారు అధికారులను కోరుతున్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- డ్రగ్ రహిత తెలంగాణ మన లక్ష్యం కావాలి - హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్సై వినోద్ కుమార్**



**సైదాపూర్, నవంబర్ 12**
**తొలి సమయం**
మంగళవారం మండలంలోని ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్ రహిత తెలంగాణ నినాదంతో మాదకద్రవ్యాలు,చెడు అలవాట్లు వాటి దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో యువత చెడువైపు వేగవంతంగా మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులై తమ జీవితాల్ని కోల్పోతున్నారని,కుటుంబాలు చిన్నాభిన్న మవుతున్నాయని, తాత్కాలిక ఆనందం క్షణికమైన ఒత్తిడి నుండి తట్టుకోవడానికి డ్రగ్స్ ను ఆసరా చేసుకుంటున్నారని అది చాలా బాధాకరమని, విచారం వ్యక్తం చేశారు. గంజాయి,కల్తీకల్లు,గుట్కా, అంబర్ లాంటి పాన్ మసాలాలు,ధూమపానం, హెరాయిన్ లాంటి మాదక ద్రవ్యాలు అన్నింటికీ దూరంగా ఉండాలని,మాదకద్రవ్యాలు ఎవరైనా అమ్మినా, ఉపయోగించినా చట్టారీత్యా నేరమని పేర్కొన్నారు. అలాంటి సందర్భాలు ఎవరి దృష్టి కైనా వస్తే 1908 కి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని యువత మంచి నాగరికులు గా తయారవ్వాలని పిలుపునిచ్చారు. చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ సర్వీస్ వాలంటీర్ రమేష్ మాట్లాడుతూ.. పిల్లల హక్కులు రక్షించబడాలని, పిల్లలపై సోషల్ మీడియా సెల్ ఫోన్ ల ప్రభావం అధికంగా ఉందని,చెడు వైపు యువత వెళ్లవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టా రవీంద్ర చారి,ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, ఉపాధ్యాయ బృందం సంపత్ రెడ్డి,మధు కుమార్,స్వామి, మునీశ్వరి,వేణుగోపాల శర్మ, జహూర్,సిఆర్పి రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పుడు కుల ధ్రువీకరణతో లబ్ది పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**తొలి సమయం చర్ల, నవంబర్ 12**
మంగళవారం చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జాక్ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రానికి చెందిన గీద కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును టాపరింగ్ చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు హెల్త్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న. సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు. ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్ నీలం రమణయ్య పూజారి ఆదినారాయణ కుల పెద్ద పూజారి కొండబాబు జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ గొంది లీలా ప్రసాద్ యాక న బ్రోరసింహారావు పాయం సన్యాసి తోలం రామకృష్ణ. ఇర్ప శరత్,కోరం. బిట్టు, కణితి. భానుప్రకష్, పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి : కలెక్టర్ పి.ప్రావిణ్య








**తొలి సమయం హన్మకొండ, నవంబర్ 12**
ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. మంగళ వారం కలెక్టర్ దామెర మండలం బాలసముద్రం క్రాస్ రోడ్ వద్ద గిరిజన సంక్షేమ బాలుర ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తణిఖి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్టోర్ రూమ్‌లో నిలువ ఉంచిన బియ్యం, ఆహార పధార్థాలను పరిశీలించారు. కిచెన్‌షెడ్‌లో విద్యార్థులకు అందిస్తున్న బోజనం తయారీని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం బోజనం అందించా లన్నారు. కిచెన్‌షెడ్‌లో పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు శుభ్రపర్చాలని బాధ్యులను కలెక్టర్ ఆదేశించారు.

పాఠశాలలో 280 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ మధ్యనే పాఠశాలను కేటాయించడం జరిగిందని, త్రాగునీటి సమస్య ఉందని దృష్టికి తేవడం జరిగిందని వెంటనే నీటి నమూనాలను టెస్టింగ్‌కి పంపించడం జరిగిందని, ఐటిడిఏ ద్వారా అదనంగా బోరు, సంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదనంగా నిర్మిస్తున్న పనుల వివరాలను సంబంధిత శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పనులను వేగవంతంగా త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణ, దామెర తహశీల్దారు జ్యోతి వరలక్ష్మి, ఎంపిడి.ఓ శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కష్టాలకు మేమున్నాం కమిటీ ఆపన్నహస్తం

**తొలి సమయం చర్ల, నవంబర్ 12**
చర్ల మండలం లోని లెనిన్ కాలనీ కి చెందిన కుంజా కిరణ్ - మానస రోజువారీ కూలీల వారి ఏకైక కుమారుడైన అభిషేక్ మూడు సంవత్సారాలు పుట్టినప్పుడే తన టెస్టికల్స్ దగ్గర ఓ రకమైన గడ్డ రావడం జరిగింది. అది క్రమంగాపెరుగుతుండడంతో హైదరాబాద్ లోని నీలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు కానీ 3 సంవత్సరాలు దాటిన తర్వాతనే సర్జరీ చేయడం కుదురుతుందని డాక్టర్స్ చెప్పటంతో ఇప్పటి వరకు వెయిట్ చేసారు. ఇప్పుడు సర్జరీ కోసం వెల్దామనే ఆలోచనతో ఆర్థిక సహాయం కోసం మేమున్నాం సంస్థను ఆశ్రయించడంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన పదకొండు వేల రూపాయలను మంగళవారం ఉదయం మీకోసం మేమున్నాం కార్యాలయంలో జవ్వాది మురళీకృష్ణ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి ఆదుకుంటే, వారికి ఎంతో ఊరటగా ఉంటుందని, పది మంది కలుస్తే పెద్ద మొత్తంలో సహాయన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, ముమ్మనేని అరవింద్, దొడ్డ ప్రభుదాస్, పటేల్ వెంకటేశ్వరరావు, శ్యామల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**భద్రాద్రి జిల్లా టిజిఓ జాయింట్ సెక్రటరీగా**

# ఎన్. నరేందర్ ఎన్నిక

**తొలి సమయం చర్ల,నవంబర్ 12**





మంగళవారంచర్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓ) సమావేశమ య్యారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాయింట్ సెక్రటరీగా ఎన్. నరేందర్ ఎన్నికయ్యారు. ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల కళాశాల సిబ్బంది సన్మానించడం జరిగింది .ఈ సందర్భంగా టిజిఓ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గెజిటెడ్ అధికారుల సమస్యలన్నిటిని పరిష్కరిం చడంలో జిల్లా నాయకులందరూ కలిసిక ట్టుగా పనిచేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా టీజీఈజెఏసి సెక్రటరీ జనరల్,టిజిఓరాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**కరీంనగర్ జిల్లా కరాటే అసోసియేషన్**

# సభను విజయవంతం చేయండి

**కరాటే మాస్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్**



**తొలి సమయం చిగురుమామిడి, నవంబర్ 12**
ఈనెల కరీంనగర్ జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో చిగురు మామిడి మండల కేంద్రంలో ని డార్విన్ స్కూల్లో ఈనెల 24,వ తేదీన ఆదివారం నిర్వహించే, కరీంనగర్ జిల్లా కరాటే అసోసియేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కరాటే జిల్లా స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించబడు తుంది అన్నారు.కరాటే మాస్టర్లు సకాలంలోహాజరుకావాలని తెలిపారు మిగతా వివరాల కోసం ఈ,8639831678, నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కొత్త వినీత రెడ్డి**

**పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న దంపతులు**




**తొలి సమయం చిగురుమామిడి, నవంబర్ 12**
కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో కార్తీక మాస శుద్ధ ఏకాదశి తిధిని పురస్కరించుకొని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రత పూజా కార్యక్రమంలు శ్రీశ్రీశ్రీ పూజ్య గురూజీ హూమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో అత్యంత వైభవపీతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి,శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,తేరాల సత్యనారా యణ, మోహన్ రెడ్డి,ముక్కెర సదానందం,తేరాల అమర్,ప్రవీణ్ కుమార్,సంపత్ కుమార్,రాజు, సురేష్,బొల్లబత్తిని సంతోష్, శ్రీమాన్ ఆంజనేయులు చారి, ప్రశాంత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో లేగ దూడ మృతి

**తొలి సమయం, చిగురుమామిడి, నవంబర్ 12**
కరీనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో సోమవా రం ఆవు దూడ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.రైతు పోతరవేని సంపత్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగా సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమత్తం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి చూడగా పశువుల పాకలో ఆవు లేగదూడ మృతి చెంది ఉండడం గమనించిన రైతు సంపత్ వెంటనే చిగురుమామిడి మండల వెటర్నరీ డాక్టర్ విజయ్ భాస్కర్ కు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శేఖర్ కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని లేగ దూడ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు,హైనా దాడి చేయగా దూడ మృతి చెందినట్లు తెలిపారు.కాగా మృతి చెందిన లేగ దూడ సుమారుగా 25 నుండి 30 వేల రూపాయలు ఉంటుందని తమకు జీవనాధారం అయిన ఆవు దూడ మృతి చెందడం పట్ల రైతు సంపత్ కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రభుత్వం నష్టపోయిన రైతు సంపత్ ను ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**తొలి సమయం కరీంనగర్, నవంబర్ 12**



మండలంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆరేపల్లి,వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. పేషెంట్లకు బిపి,షుగర్, ఈసీజీ,పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజకుమార్,శ్రావణి, మార్కెటింగ్ కాకకోటి శ్యామ్,రౌతు నిఖిల్,రాజు ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గుండారం శోభ శ్రీనివాస్, వెన్కేపల్లి మాజీ సర్పంచ్ కొండ గణేష్,కుతూరు విద్వాన్ రెడ్డి,ఆర్ఎంపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,గొల్లపల్లి యాదగిరి, కృష్ణమూర్తి, వాసుదేవ్,గోపగాని నవీన్,మాడెపు రాహుల్,దండ రామ్ రెడ్డి,రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101